మంగళవారం 17-09-2024

# ముందడుగు

సంపుటి: 1, సంచిక: 458 పేజీలు: 4 | ₹6

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

EPAPER.MUNDADUGU.COM

దినపత్రిక

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com

## రాజీవ్ త్యాగం ప్రజలకు తెలియాలి

దేశ ప్రజల కోసమే ప్రధాని పదవి చేపట్టారు

గ్రామాలకు నేరుగా నిధులు కేటాయించారు

రాజీవ్ గాంధీ విగ్రహ విష్కరణలో సీఎం రేవంత్ రెడ్డి



ముందడుగు హైదరాబాద్:

దేశం కోసం రాజీవ్ గాంధీ చేసిన త్యాగం ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తనపై ఉంది.. దేశ ప్రజల కోసమే రాజీవ్ గాంధీ ప్రధాని పదవి చేపట్టారని, ప్రజలకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర సచివాలయం ఎదుట ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "రాష్ట్రానికి గ్రామాలే పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ అన్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన నేత రాజీవ్ గాంధీ. 72, 73వ రాజ్యాంగ సవరణ ద్వారా నేరుగా గ్రామాలకు నిధులు కేటాయించారు. ఆడబిడ్డలకు రాజ్యాధికారం ఇచ్చారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేశారు.

మిగతా 2లో



## తెలుగు రాష్ట్రాలకు రెండు వందేభారత్ రైళ్లు..

### వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ

ముందడుగు జాతీయం:

తెలుగు రాష్ట్రాలకు మరో రెండు వందేభారత్ రైళ్లను సోమవారం ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఇప్పటికే విశాఖపట్నం సికింద్రాబాద్, భువనేశ్వర్ విశాఖపట్నం, సికింద్రాబాద్ విశాఖ మధ్య వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఇది విశాఖపట్నం నుంచి ప్రయాణించే నాలుగోది. రాయ్‌పుర్‌విజయనగరం మార్గంలో ఇది మొదటిది. దీంతో పాటు నాగ్‌పుర్‌సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా మోదీ ప్రారంభించారు. సికింద్రాబాద్‌నాగ్‌పుర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులకు 19వ తేదీ నుంచి అందుబాటులోకి రానుంది. వందేభారత్ రైళ్ల ప్రారంభం సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు తన ప్రవర్తించిన తీరును గుర్తు చేసుకున్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి 100 రోజుల్లో ప్రతిపక్షాలు నన్ను అనేకసార్లు ఎగతాళి చేశాయన్నారు. అయితే, ప్రతిపక్షాల అవమానాలకు స్పందించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. 'మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి 100 రోజుల్లో ప్రతిపక్షాలు నన్ను అనేకసార్లు ఎగతాళి చేశాయి. ఎంతో అవమానించాయి. అయితే.. ప్రతిపక్షాల అవమానాలకు స్పందించకూడదని నిర్ణయించుకున్నా. 100 రోజుల ప్రభుత్వ ప్రణాళికను పూర్తి చేయడంపైనే దృష్టి సారించా" అని తెలిపారు.




### మలప్పురం జిల్లాలో మాస్క్ తప్పనిసరి

మిగతా 2లో



### రాహుల్ గాంధీ నాలుక కోస్తే రూ.11 లక్షలు

మిగతా 2లో



### ఖైరతాబాద్ గణపతి హుండీ రూ.70 లక్షలు

మిగతా 3లో

## మహిళల భద్రతపై అవగాహన పెరగాలి

### దేశ బలం మహిళల సాధికారతపైనే ఉంటుంది

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ముందడుగు ఢిల్లీ:

దేశంలో మహిళల భద్రత, గౌరవంపై అవగాహన పెంచాల్సిన సమయం వచ్చిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఏ మహిళ ఎక్కడైనా ఎప్పుడైనా

మిగతా 2లో



## నేడే ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ రాజీనామా..

### లెఫ్టినెంట్ గవర్నర్ సమయం కోరినట్లు సమాచారం

ముందడుగు ఢిల్లీ:

ఢిల్లీ లిక్కర్ కేసులో రెగ్యులర్ బెయిల్‌పై జైలు నుంచి బయటకు వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ తన సీఎం పదవికి రాజీనామా చేయనున్నట్లు సంచలన ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాతో సమావేశమయ్యేందుకు కేజ్రీవాల్ సమయం కోరారని ఆప్ వెల్లడించింది. రేపు సాయంత్రం 4.30 గంటలకు ఆయన్ను కలుస్తారని సమాచారం. అప్పుడే రాజీనామా సమర్పించొచ్చని తెలిపింది. అలాగే భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు పార్టీ సీనియర్ నేతలు సమావేశమయ్యారు. మరోపక్క ఆప్ నేతలు మనీశ్ సిసోదియా, రాఘవ్‌చద్దా ఈ రోజు ఉదయం కేజ్రీవాల్‌ను కలిశారు.



### ఏఐ పేరుతో అమ్మాయిల న్యూడ్ వీడియోస్

మిగతా 5లో

ముందడుగు
మంగళవారం, 17-09-2024, హైదరాబాద్

# మలప్పురం జిల్లాలో మాస్క్ తప్పనిసరి

## నిఫా వైరస్ నియంత్రణకు కేరళ చర్యలు

ముందడుగు కేరళ:


నిఫా వైరస్ కేరళ రాష్ట్రంలో కలకలం సృష్టిస్తోంది. ఈ వైరస్ కారణంగా ఓ మరణం కూడా సంభవించింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. వైరస్ కట్టడి చర్యలు చేపట్టారు. మలప్పురం జిల్లాలో ఈ నెల 9న మరణించిన 24 ఏళ్ల యువకుడికి నిఫా వైరస్ సోకినట్లు నిర్ధారణ అయిన విషయం తెలిసిందే. పెరింతల్‌మన్న లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు. ఈ వ్యక్తి మరణానంతరం ప్రాంతీయ వైద్యాధికారి నిర్వహించిన దర్యాప్తులో నిఫా వైరస్ గురించి అనుమానం రావడంతో.. నమూనాలను పరీక్షల కోసం పంపించినట్లు ఆరోగ్య మంత్రి




వీణా జార్జ్ తెలిపారు. కొజికోడ్‌లో నిర్వహించిన పరీక్షల్లో నిఫా వైరస్ పాజిటివ్ అని నిర్ధారణ అయిందని వివరించారు. పుణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ కూడా ఇది నిఫా వైరస్ ఇన్ఫెక్షన్ అని ఆదివారం ధ్రువీకరించింది.



వినాయక నిమజ్జనోత్సవ శుభాకాంక్షలు..



నవరాత్రులు ఆశేష భక్తజనావళి పూజలందుకొని గంగమ్మ ఒడికి చేరుతున్న వినాయకుడు... మీరు కోరిన కోర్కెలు నేరవేరాలని, అందరి జీవితాల్లో ఆ గణనాధుడు వెలుగులు నింపాలని కొరుతూ... వినాయకుడికి ఘనంగా వీడ్కోలు పలుకుతున్న భక్తులందరికి వినాయక నిమజ్జనోత్సవ శుభాకాంక్షలు..

- రాజేంద్ర, పౌండర్ యూత్ ఫర్ యాంటీ కరప్షన్

# రాజకీయాల్లోకి రావొద్దని కేజ్రీవాల్‌కు ముందే చెప్పా

## సామాజిక కార్యకర్త అన్నా హజారే స్పందన



ముందడుగు ఢిల్లీ:

ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేస్తానన్న ప్రకటనపై సామాజిక కార్యకర్త అన్నా హజారే స్పందించారు. రాజకీయాల్లోకి రావద్దని కేజ్రీవాల్‌కు తాను గతంలోనే సూచించినట్లు తెలిపారు. అయితే ఆయన తన మాట వినలేదని విమర్శించారు. 'రాజకీయాల్లోకి రావద్దని కేజ్రీవాల్‌కు ఇప్పటికే సలహా ఇచ్చా. సామాజిక సేవలోనే నిజమైన విలువ ఉంటుందని చాలాసార్లు వివరించా. కానీ ఆయన వినలేదు. అరవింద్ కేజ్రీవాల్ రాజకీయాల్లోకి రాకూడదని నేను మొదటి నుంచి చెబుతున్నా. ఆయన నా సలహాను పట్టించుకోకూడదని నిర్ణయించుకున్నాడు. ఇప్పుడు జరిగింది అనివార్యం. అరవింద్ కేజ్రీవాల్ మనసులో ఏం ఆలోచన ఉందో నాకు తెలియదు' అని మీడియాతో అన్నారు.



# రాహుల్ గాంధీ నాలుక కోస్తే రూ.11 లక్షలు

## శివసేన ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు

ముందడుగు మహారాష్ట్ర:

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నాలుక కోసిన వారికి రూ.11 లక్షలు ఇస్తానని మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన శివసేన ఎమ్మెల్యే వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలపై రాజకీయ దుమారం చెలరేగింది. రిజర్వేషన్ వ్యవస్థను రద్దు చేయాలంటూ రాహుల్ గాంధీ అమెరికాలో చేసిన వ్యాఖ్యలపై శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ బుధవారం స్పందించారు. 'ఇటీవల అమెరికా పర్యటనలో రిజర్వేషన్‌లను అంతం చేయడం గురించి రాహుల్ గాంధీ మాట్లాడారు. రిజర్వేషన్‌లను అంతర్లీనంగా వ్యతిరేకించే ఆయన మనస్తత్వాన్ని ఇది చూపుతున్నది. రాహుల్ గాంధీ నాలుకను కోసే ఎవరికైనా నేను 11 లక్షల రివార్డ్ ఇస్తా' అని మీడియాతో అన్నారు.

# రాజీవ్ త్యాగం ప్రజలకు తెలియాలి

(మొదటిపేజీ తరువాయి)

రాజీవ్ గాంధీ తర్వాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఏ పదవీ తీసుకోలేదు. పదవి త్యాగం అంటే వాళ్లవి. తెలంగాణ బిడ్డ పీవీని ప్రధానిని చేసింది సోనియా గాంధీ కాదా? గాంధీ కుటుంబం గురించి కేసీఆర్ కుటుంబానికి తెలుసా? అడ్డగోలుగా మాట్లాడితే చూస్తూ ఊరుకుంటామనుకున్నారా? గత పాలకులు సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెడదామనుకున్నారట. పదేళ్లలో ఎందుకు పెట్టలేదు? కేసీఆర్‌కు తీరిక లేదా? ఆయన విగ్రహం పెట్టుకోవడానికి ఇక్కడ స్థలం ఉంచుకున్నారు. రాజీవ్ విగ్రహాన్ని ఎవరు తొలగిస్తారో రండి చూసుకుందాం. తొలగించే టైం చెప్పండి" అని సీఎం అన్నారు. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, కొండా సురేఖ, రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

# మహిళల భద్రతపై అవగాహన పెరగాలి

(మొదటిపేజీ తరువాయి)

అభద్రతకులోనుకాని పరిస్థితి నెలకొల్పాల్సిన ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ఏదైనా దేశ బలం మహిళల సాధికారతపైనే ఆధారపడి ఉంటుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. సీఎన్ఎన్‌న్యూస్18 షీశక్తి 2024 కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. "మన మహిళలు ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎప్పుడూ ధైర్యం, శక్తి ప్రదర్శిస్తూ ముందడుగు వేస్తున్నారు. మన దేశంలో ఆడవారి భద్రతకు సంబంధించి కఠినచట్టాలు చేశారు. అయినా కానీ, దురదృష్టవశాత్తు అభద్రతా భావం ఇంకా కొనసాగుతోంది. సంప్రదాయవాదం, సామాజిక సంకుచిత భావంతో మహిళలు పోరాడుతున్నారు. చాలా మార్పులు జరిగినా.. ఏళ్ల తరబడి నాటుకు పోయిన సామాజిక భావనలు మహిళా సమానతకు అడ్డంకిగా మారుతున్నాయి. సమాజంగా మనమంతా ఆత్మపరిశీలన చేసుకొని .. పరిస్థితి మెరుగుపడటానికి ఏంచేయాలని ప్రశ్నించుకోవాల్సిన అవసరముంది.

# ఉత్తరప్రదేశ్‌లో భారీ వర్షాలు..

## 14 మంది మృతి

### ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తున్న నదులు



ముందడుగు ఉత్తరప్రదేశ్:

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమవుతోంది. గత శనివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి.గంగా, శారదా, ఘఘ్రా సహా తదితర నదులు ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. దీంతో నదీ పరివాహ ప్రాంతాల్లోకి వరద పోటెత్తుతోంది. ఇక ఈ వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో ఇప్పటి వరకూ 14 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తాజాగా తెలిపారు.

మీరట్‌లోని జాకీర్ కాలనీలో భవనం కూలిన ఘటనలో 10 మంది వరకూ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఇక గోండాలో ఆదివారం జరిగిన వేర్వేరు ఘటనల్లో ఓ మహిళ సహా ఇద్దరు వ్యక్తులు నీటిలో మునిగి చనిపోయారు. షాజహాన్‌పూర్‌లోని నది నుండి మేకను రక్షించే ప్రయత్నంలో ఇద్దరు పిల్లలు మునిగిపోయారు. మరో నలుగురు పిల్లల్ని కాపాడినట్లు షాజహాన్ పూర్ ఎస్పీ తెలిపారు. మరోవైపు ఉరుములు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌లో కురుస్తాయని వాతావరణ శాఖ ఇప్పటికే వెల్లడించింది. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో సాధారణ వర్షపాతం నమోదవుతుందని తెలిపింది.



# బ్రిటన్‌లో చదువుకు ఖాతాలో నెలకు రూ.1.64 లక్షలు

## విదేశీ విద్యార్థుల చదువు మరింత భారం

ముందడుగు జాతీయం:

ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య రోజురోజుకు భారీగా పెరుగుతోంది.. అలాంటిది బ్రిటన్ ప్రభుత్వం విదేశీ విద్యార్థుల చదువుపై మరింత భారం మోపింది. చదువు కొనసాగుతున్న సమయంలో విద్యార్థులు తమ నెలవారీ ఖర్చులకు అవసరమయ్యే నిధుల పరిమితిని పెంచింది. కోర్సు కొనసాగుతున్న సమయంలో నిర్దిష్ట మొత్తం తమవద్ద ఉందని చెప్పడానికి తగు ఆధారాలను చూపించాల్సి ఉంటుంది. 2020 తర్వాత తొలిసారి బ్రిటన్ ఈ మొత్తాన్ని పెంచింది.

### జనవరి 2025 నుంచి కొత్త నిబంధనలు

బ్రిటన్‌లో ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులకు ఆర్థికంగా ఎటువంటి ఆటంకం కలగకూడదని బ్రిటన్ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా నూతన నిబంధనలు రూపొందించింది. జనవరి 2025 నుంచి ఇవి అమల్లోకి రానున్నాయి. లండన్‌లో ఉన్నత చదువు కోసం ప్రణాళిక చేసుకుంటున్న వారు నెలకు 1483 పౌండ్లు (రూ.1.64లక్షలు) సేవింగ్స్ రూపంలో తమ ఖాతాలో ఉన్నట్లు చూపించాల్సి ఉంటుంది. ప్రస్తుతం 1334 పౌండ్లుగా ఉండగా.. దాదాపు 11 శాతం పెంచారు. లండన్ వెలుపల చదువుకునే వారికి నెలవారీ ఖర్చుల కోసం 1136 పౌండ్లు (రూ.1.25 లక్షలు) గా నిర్దేశించారు. తొమ్మిది నెలలు అంతకంటే ఎక్కువ కాలం లండన్‌లో చదివేవారు మొత్తంగా సుమారు రూ.14.77 లక్షలు తమ సేవింగ్స్ ఖాతాలో ఉన్నట్లు వీసా సమయంలో చూపించాలి. బ్రిటన్‌లో జీవన వ్యయం భారీగా పెరుగుతోంది. ఇలా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంతర్జాతీయ విద్యార్థుల నెలవారీ ఖర్చులను అంచనాలను స్థానిక ప్రభుత్వం క్రమంగా మారుస్తుంది.

# ఖైరతాబాద్ గణపతి హుండీ రూ.70 లక్షలు

## సీసీ కెమెరాల పర్యవేక్షణలో హుండీల లెక్కింపు

ముందడుగు హైదరాబాద్:

హైదరాబాద్ లోని ఖైరతాబాద్ మహాగణపతి హుండీ ఆదాయాన్ని నిర్వాహకులు లెక్కించారు. మొత్తం రూ.70 లక్షల ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. హోర్డింగులు, ఇతర సంస్థల ప్రకటన రూపంలో మరో రూ.40 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. తొలిసారిగా ఖైరతాబాద్‌లో సీసీ కెమెరాల పర్యవేక్షణలో హుండీల లెక్కింపు చేపట్టారు. గత పదిరోజుల్లో నగదు రూపంలో ఈ ఆదాయం సమకూరినట్లు కమిటీ పేర్కొంది. మరోవైపు బాలాపూర్ గణేశ్ లడ్డూ వేలంపాట 30 ఏళ్లు పూర్తి చేసుకుంది. వేలంపాట ప్రక్రియలో ఉత్సవకమిటీ తాజాగా కొత్త నిబంధన తీసుకొచ్చింది. పోటీదారులు ముందస్తుగా డబ్బులు డిపాజిట్ చేయాలని నిర్ణయించింది. గ్రామస్థుల నుంచి వేలంపాటకు తీవ్రమైన పోటీ నెలకొన్న నేపథ్యంలోనే ఈ నిబంధన తీసుకొచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.



ముందడుగు
మంగళవారం, 17-09-2024, హైదరాబాద్

# మూడో తరగతి చిన్నారికి కార్డియాక్ అరెస్ట్

## ఆడుతూ ఉన్నట్టుండి కుప్పకూలిపోయింది



**ముందడుగు ఉత్తరప్రదేశ్:**

మూడో తరగతి చదువుతున్న ఒక చిన్నారి, స్కూల్‌లో గేమ్స్ ఆడుతూ కార్డియాక్ అరెస్ట్ కారణంగా చనిపోయింది. దీంతో ఈ సమస్య లక్షణాలు, చికిత్స మార్గాల గురించి అందరూ అవగాహన పెంచుకోవాలని వైద్యులు చెబుతున్నారు. యూపీలోని లక్నోకు చెందిన బాలిక మాన్విసింగ్ (9), నగరంలోని మాంట్ ఫోర్ట్ హైస్కూల్‌లో మూడో తరగతి చదువుతోంది. రోజూ లాగానే ఆమె గత గురువారం బడికి వచ్చింది. అయితే స్పోర్ట్స్ పీరియడ్‌లో తోటి విద్యార్థులతో కలిసి ఆడుతూ.. ఆడుతూ ఉన్నట్టుండి కుప్పకూలి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. గమనించిన స్కూలు యాజమాన్యం, ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. తల్లితండ్రులు స్కూల్‌కు వచ్చి మాన్విసింగ్‌ను స్థానిక చందన్ ఆసుపత్రికి తరలించారు. అయితే చిన్నారిని పరీక్షించిన వైద్యులు, అప్పటికే చనిపోయినట్లు చెప్పారు. కార్డియాక్ అరెస్ట్‌తోనే బాలిక మృతిచెందిందని నిర్ధారించారు.

### పిల్లల్లో కార్డియాక్ అరెస్ట్ కారణాలు

ప్రస్తుత ప్రపంచంలో వయస్సుతో సంబంధం లేకుండా పిల్లలు కూడా కార్డియాక్ అరెస్ట్ కారణంగా చనిపోతున్నారు. ఆహారపు అలవాట్లు, చదువుల ఒత్తిడి, వంశపారం పర్యంగా ఆరోగ్య సమస్యలు.. ఇలా ఎన్నో కారణాలు పిల్లల్లో కార్డియాక్ అరెస్ట్‌కు కారణమవుతాయి. చిన్నారులు యాక్టివ్‌గా ఉన్నా, నిద్రిస్తున్నా, లేదా విశ్రాంతి తీసుకుంటున్న సమయంలోనూ కార్డియాక్ అరెస్ట్ రావొచ్చు. పొరపాటున జబ్బుకు సరిపడని మెడిసిన్ వాడుతున్నప్పుడు, అలర్జీస్‌తో బాధపడేవారు, పుట్టుకతో గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారులు, మయోకార్డిటిస్, మార్ఫన్ సింద్రోమ్ బాధిత చిన్నారులు కార్డియాక్ అరెస్ట్‌కు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

# ములుగు జిల్లాలో తొలి కంటెయినర్ స్కూల్

## నేడు ప్రారంభించనున్న మంత్రి సీతక్క

**ముందడుగు ములుగు:**

తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా ఏజెన్సీలో తొలి కంటెయినర్ పాఠశాల అందుబాటులోకి రానుంది. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ స్కూల్‌ను కంటెయినర్‌లో ఏర్పాటు చేశారు. ఈ పాఠశాల మంత్రి సీతక్క సెప్టెంబర్ 17న ప్రారంభించనున్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని కాంతనపల్లి అటవీ ప్రాంతంలో బంగారుపల్లి ఆవాస గ్రామం ఉంది. ప్రస్తుతం గుడిసెలో నడుస్తున్న పాఠశాల శిధిలావస్థకు చేరుకుంది. అటవి ప్రాంతం కావడంతో కొత్త పాఠశాల భవన నిర్మాణానికి అటవీ అధికారులు అనుమతులివ్వలేదు. దీంతో ఇక్కడ కంటెయినర్ పాఠశాలను సీతక్క ఏర్పాటు చేశారు. ములుగు నియోజకవర్గంలోని తాడ్వాయి మండలంలో కంటెయినర్ ఆసుపత్రిని మంత్రి సీతక్క అందుబాటులోకి తేవడంతో స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయి. అదే కోవలో ఇప్పుడు కంటేయినర్ పాఠశాలను ప్రారంభించబోతున్నారు. ఈ కంటెయినర్ స్కూల్ 25 అడుగుల వెడల్పు, 25 అడుగుల పొడవు ఉంటుంది.





# ఇండియాలో బిఎండబ్ల్యూ గ్రూప్ Retail.NEXT ను ప్రారంభం

**ముందడుగు హైదరాబాద్:**

భారతదేశంలో బిఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా **Retail.NEXT** డీలర్‌షిప్‌లను పరిచయం చేస్తున్నట్లు ప్రకటించింది. శ్రేష్ఠతను అందించేందుకు, ఆధునిక అవసరాలను తీర్చడానికి పునర్నిర్మించిన సేవలు మరియు సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. రానున్న **36** నెలల్లో **33** నగరాల్లోని **56** సౌకర్యాలలో ఈ సేవలు అందుబాటులోకి వస్తాయి. విక్రమ్ పవాహ్, ప్రెసిడెంట్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బిఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా మాట్లాడుతూ, "బిఎండబ్ల్యూ గ్రూప్ ఇండియాలో, మేము లగ్జరీ అనుభవాన్ని పునర్నిర్వచించడం ద్వారా గేమ్‌ను మారుస్తున్నాము. మేము **Retail.NEXT** పరిచయంతో, కేవలం అనుభవాలను మాత్రమే మెరుగుపరచడం లేదు; మేము బిఎండబ్ల్యూ డీలర్‌షిప్‌కి సంబంధించిన ప్రతి సందర్శన ఒక ప్రత్యేకమైన ప్రపంచానికి ఒక అడుగు కన్నా ఎక్కువగా మోడర్నిటీ, ప్రోగ్రెస్ మరియు వాస్తవమైన లగ్జరీ ఉంటుంది. అలాగే **Retail.NEXT** డీలర్‌షిప్‌లు 'ఫైజిటల్' ఆవిష్కరణలను సమగ్రపరచడం ద్వారా కస్టమర్ ఎంగేజ్‌మెంట్‌ను విప్లవాత్మకంగా మార్చడానికి రూపొందించబడ్డాయి.




## రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యమే

# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరివర్తన్



**ముందడుగు హైదరాబాద్**

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం పరివర్తన్‌లో భాగంగా, **2025** నాటికి ఏడాదికి **₹60,000** కన్నా తక్కువ సంపాదించే **5** లక్షల మంది సన్నకారు రైతుల ఆదాయాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం వ్యాప్తంగా **10** కోట్ల మందికి పైగా ప్రజల జీవితాలను ఇప్పటికే సానుకూలంగా ప్రభావితం చేసిన పరివర్తన్ కార్యక్రమం **10** ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో బ్యాంక్ ఈ కార్యక్రమాన్ని ప్రకటించింది. గ్రామీణాభివృద్ధిపై బ్యాంక్ దృష్టి సారించడం, సుస్థిర వృద్ధిని పెంపొందించడం, బలహీన వర్గాలను ఉద్ధరించడంలో తన నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. భారతదేశంలో పరివర్తన్ కార్యక్రమం **2014**లో ప్రారంభమైనప్పటి నుంచి దేశంలో అతిపెద్ద కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలలో ఒకటిగా నిలిచింది. ఇది **28** రాష్ట్రాలు మరియు **8** కేంద్రపాలిత ప్రాంతాలలో చురుకుగా ఉంది. ఇది **17** ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (**SDG**లు)లో **9**తో తన ప్రయత్నాలను సమం చేస్తూ, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ మరియు ఆర్థిక చేరిక వంటి కీలక రంగాలలో గణనీయమైన పురోగతి సాధించింది.

ముందడుగు
మంగళవారం, 17-09-2024, హైదరాబాద్

ఫోన్ ఎక్కువగా మాట్లాడుతుందని

# భార్యను చంపిన భర్త

ముందడుగు క్రైం:



అరచేతిలో మొబైల్ ఉన్నప్పటి నుంచి, చాలా మంది ఫోన్ కు బానిసైపోతున్నారు. అలాంటిది భార్యపై అనుమానంతో కూకట్‌పల్లిలో మర్డర్ చేసి డెడ్‌బాడీని ఎవరికి అనుమానం రాకుండా అందోల్ కి తరలించాడు. హెల్త్ బాగలేక చనిపోయిందని నమ్మించేందుకు యత్నించాడు. మృతురాలి కుటుంబీకులు అనుమానంతో నిలదీస్తే తానే మర్డర్ చేసిన్నట్లుగా ఒప్పుకున్నారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా జోగిపేటలో చోటుచేసుకుంది.

అందోల్ చెందిన వెండికోలు నర్సింహులు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో గ్యాస్ డెలివరీ ఏజెంట్ పనిచేస్తున్నాడు. భార్య ఇందిర (33)కు కొన్ని రోజులుగా ఫోన్ కాల్స్ ఎక్కువగా రావడంపై నర్సింహులు అనుమానం పెంచుకొని, కొంతకాలంగా ఇద్దరూ గొడవపడుతున్నారు. ఈ క్రమంలో కోపాద్రిక్తుడైన అతను టవల్ ను గొంతుకు చుట్టి ఆమెను హత్య చేశాడు. కూకట్ పల్లి నుంచి అందోల్ కు డెడ్ బాడీని తీసుకెళ్లి అనారోగ్యంతో మృతిచెందినట్లుగా చెప్పారు. మృతురాలి తల్లి మొగులమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయగా నర్సింహులుపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకుని విచారిస్తే నేరం ఒప్పు కున్నట్లు పోలీసులు తెలిపారు.

# తెలంగాణ తల్లిని అవమానించిన కాంగ్రెస్

## తెలంగాణ సమాజం కాంగ్రెస్‌ను క్షమించదు
## ట్విట్టర్ వేదికగా కేటిఆర్ ఆగ్రహం

ముందడుగు తెలంగాణ:

తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడంపై మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లిని అవమానిస్తోందని ఫైర్‌అయ్యారు. తెలంగాణ స్వపరిపాలన సౌధం ముందు స్వార్ధ రాజకీయాలకు తెరతీస్తారా? నాలుగు కోట్ల ప్రజల గుండెచప్పుడైన.. 'తెలంగాణ తల్లి' విగ్రహం పెట్టాల్సిన చోట. 'రాహుల్ గాంధీ తండ్రి' విగ్రహం పెడతారా..?? తెలంగాణ సమాజం కాంగ్రెస్ ను క్షమించదు..!' అంటూ ట్విట్టర్‌వేదికగా ఫైర్ అయ్యారు. తెలంగాణలో కాంగ్రెస్ అవినీతిపై చర్యలేవి అంటూ ప్రధాని మోదీని మాజీ మంత్రి కేటీఆర్ ట్విటర్‌లో ప్రశ్నించారు. 'మీరు ఆర్‌ఆర్ ట్యాక్స్ గురించి మాట్లాడి 4 నెలలు దాటింది. ఇప్పటి వరకు ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడానికి ఏదైనా నిర్దిష్టం కారణం ఉందా? రాష్ట్రంలో కాంగ్రెస్ భారీ అవినీతి చేస్తుందని మీరు అంటారు. మీ సహచరులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ మాత్రం నోరెత్తరు. వారు మీతో ఏకీభవించలేదా? లేక మీ విమర్శ ఎన్నికల జుమ్లానా?' అని ప్రశ్నించారు.

# అరుణ్ టీ క్యాంటిన్ సందర్శించిన మల్ రెడ్డి రాంరెడ్డి



ముందడుగు హైదరాబాద్

ఆసియా ఖండంలోనే అతిపెద్ద ప్రయానిక ప్రాంగణం తెలంగాణ ఎంజిబిఎస్ లోని అరుణ్ టి & స్నాక్స్ క్యాంటీన్ ను తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి సందర్శించారు. వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేసే ప్రయాణీకులకు నాణ్యతతో కూడిన టీ మరియు స్నాక్స్ అందించాలని కోరారు. ఈ మల్ రెడ్డి రాంరెడ్డితో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్యాల జైపాల్ రెడ్డి, కుందూరు చంద్ర శేఖర్ రెడ్డి, పల్సా జనార్ధన్ గౌడ్, బోర్ర చిన్నబాబు, పేరెల్లి అజయ్, మహేష్, ఘంట శ్రావణ్ ఆర్టీసీ స్టాల్ ఒనర్స్ తదితరులు పాల్గొన్నారు



## ఏఐ పేరుతో అమ్మాయిల

# న్యూడ్ వీడియోస్

## డబ్బులు ఇవ్వాలని బ్లాక్ మెయిలింగ్
## కొత్త దందాకు తెరలేపిన గ్యాంగ్స్

ముందడుగు డెస్క్:

టెక్నాలజీ అత్యంత వేగంగా పెరుగుతోంది.. అందులో కూడా కొత్తకొత్త పద్ధతులు వస్తున్నాయి.. అందులో భాగమే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్.. రోజురోజుకు ఈ టెక్నాలజీ మనందరి జీవితాల్లో భాగమవుతోంది. దీని వాడకం కూడా పెరుగుతోంది.. ఐతే.. దీనిని చెడు పనులకు కూడా వాడుకొని.. దుర్మార్గాలకు పాల్పడే వారు ఉన్నారు. అలాంటి ఘటన మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరిగింది. ఏఐ ద్వారా క్రియేట్ చేసిన అశ్లీల వీడియోల ద్వారా అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లు తెలిసింది. ఇలా ఇప్పటికే 50 మంది అమ్మాయిలు.. మోసపోయారని బయటపడింది.

### అమ్మాయిలకు బెదిరింపులు...

ఓ గ్యాంగ్.. AI ద్వారా అమ్మాయిల న్యూడ్ వీడియోస్ తయారుచేస్తోంది. వాటిని వాట్సాప్ ద్వారా.. కాలేజీ అమ్మాయిలకు పంపుతోంది. మీ వాట్సాప్‌కి ఓ మెసేజ్ వచ్చింది చూడండి అంటోంది. యువతి.. ఆ వాట్సాప్ మెసేజ్ ఓపెన్ చేసి చూడగానే.. ఈ గ్యాంగ్ బ్లాక్‌మెయిల్ ప్రారంభిస్తోంది. "న్యూడ్ వీడియోస్ చూస్తున్నావు, మీ టీచర్, మీ పేరెంట్స్‌కి చెబుతాం" అని బెదిరిస్తున్నారు. తద్వారా అమ్మాయి నుంచి మనీ లాక్కుంటున్నారు. ఇలా 50 మంది అమ్మాయిల నుంచి మనీ లాక్కున్నట్లు తెలిసింది. ఇప్పటి వరకూ ముగ్గురు బాధిత అమ్మాయిలు.. పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు. దాంతో.. పోలీసు సూపరింటెండెంట్ ఆదిత్య ప్రతాప్ సింగ్.. ఈ కేసుల దర్యాప్తుకి సిట్‌ని ఏర్పాటు చేశారు. దీనికి సిటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆర్‌కె శివ నేతృత్వం వహిస్తున్నారు. ప్రభుత్వ మంకున్వార్ బాయి మహిళా కాలేజీ దగ్గర ఈ కేసులు వెలుగు జూస్తున్నాయి.

### భయపడుతున్న అమ్మాయిలు...

ఇందులో ఓ ట్విస్ట్ ఉంది. నిందితులు.. పోలీసుల యూనిఫామ్‌లో అమ్మాయిల దగ్గరకు వస్తున్నారు. న్యూడ్ వీడియోలు చూస్తున్నందుకు పోలీస్ కేసు పెడతామని బెదిరిస్తున్నారు. తాము చెయ్యని తప్పుకి.. ఎక్కడ కేసుల్లో ఇరుక్కుంటామో, తల్లిదండ్రులు ఎలా అర్థం చేసుకుంటారో అని భయపడి అమ్మాయిలు.. మనీ ఇచ్చేస్తున్నారు. ఇలా సైలెంటుగా ఈ దందా నడుస్తోంది. అమ్మాయిల దగ్గర నుంచి రూ.2000, రూ.3000 దాకా వసూలు చేస్తున్నట్లు తెలిసింది. అసలు అమ్మాయిల మొబైల్ నంబర్లు.. ఈ నేరగాళ్లకు ఎలా లభిస్తున్నాయి అనేది సస్పెన్స్‌గా ఉంది. బాధితులు ధైర్యంగా వచ్చి ఫిర్యాదు ఇవ్వాలని పోలీసులు కోరుతున్నా, ముందుకు వచ్చేందుకు అమ్మాయిలు భయపడుతున్నారు.